


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 77 | సోమవారం 18-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# బీసీ బిల్లులకు జై!

- వెనకబడిన వర్గాల కోటా 29 నుంచి 42 శాతానికి
- సర్పంచ్ నుంచి మేయర్ దాకా.. విద్య, ఉద్యోగాల్లోనూ
- రెండు బీసీ బిల్లులకు శాసనసభ ఆమోదం - నేడు మండలికి.. ఆమోదం తర్వాత గవర్నర్‌కు
- ఆయన పరిశీలించి రాష్ట్రపతికి పంపిస్తారు - పార్లమెంటులో 2/3 మెజారిటీతో ఆమోదం తప్పనిసరి





**హైదరాబాద్, మార్చి 17:** స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. దాంతో, మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపనుంది. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపనున్నారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ (స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటులో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటుంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు ఉభయ సభలు 2/3 మెజారిటీతో ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది. అసాధారణ పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావాలంటే.. అందుకు కారణాలు, అవసరమైన గణాంక సమాచారం ఉండాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందిరా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 (4) ప్రకారం ప్రత్యేక పరిస్థితుల్లో రిజర్వేషన్లు చేయడం ద్వారా నియామకాలు లేదా పోస్టుల్లో 50ని మించవచ్చని తీర్పు ఇచ్చింది. అలాగే, రిజర్వేషన్లను పెంచాలని భావిస్తున్న ఆయా వర్గాలు తమకు తగిన ప్రాతిని?థ్యం లేదనే వివరాలను సమగ్ర గణాంకాలతో వివరించాలని నిర్దేశించింది. అప్పుడే రిజర్వేషన్ల పెంపునకు పార్లమెంటులో ఆమోదం లభిస్తుంది. అందుకే.. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ప్రత్యేకంగా (డెడికేటెడ్ కమిషన్) ఏర్పాటు చేసింది. నిజానికి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో 2024 నవంబరులో డెడికేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే, విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన బాధ్యతను కూడా ఈ ఏడాది ఫిబ్రవరి 27న ఆయన నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్‌కే అప్పగించింది. ఈ కమిషన్ రిజర్వేషన్లను పెంచడానికి కారణాలను అధ్యయనం చేసిందని బిల్లులో పేర్కొంది. అంతకు ముందు రాష్ట్రంలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేను కమిషన్ సేకరించి క్రోడీకరించిందని, క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధ్యయనం చేసి రిజర్వేషన్లు పెంచాలని సూచిస్తూ ఈ ఏడాది మార్చిలో నివేదిక ఇచ్చిందని పేర్కొంది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు సామాజికంగా, ఆర్థికంగా, విద్య పరంగా ఇంకా వెనకబాటుతనంలోనే కొనసాగుతున్నాయని స్పష్టం చేసిందని పేర్కొంది. అయితే, రిజర్వేషన్ల తేనెతుట్టెను కేంద్ర ప్రభుత్వం కదుపుతుందా!? బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ఒప్పుకుంటుందా!? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న!! స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు జాతీయ పార్టీల మద్దతు కూడగట్టాలని కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేల

## పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రుణాలు
- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి17:** రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు- సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు- సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను.

## ఆడబిడ్డలను అక్రమ కేసులతో

# జైల్లో వేయడమేంటి


- ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్,మార్చి17:** ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరె÷-టసైన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్‌గూడ జైల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా. దాసోజు శ్రవణ్ తదితర బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమోనని అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్‌గా మాట్లాడుకుంటు-న్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారని కేటీ-ఆర్ పేర్కొన్నారు.??ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటు-ందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్‌కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారని కేటీ-ఆర్ మండిపడ్డారు. 6 గ్యారంటీ-లతోపాటు-ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు. తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్‌కు కుటు-ంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా..? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి అని కేటీ-ఆర్ సూచించారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి, తన్వి యాదవ్‌లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం. జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు. రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది. రేవతి, తన్వియాదవ్‌లకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు. ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? అని కేటీఆర్ నిలదీశారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. రూ. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్‌పూర్‌లో రేవంత్ రెడ్డి చెప్పిండు. రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణలో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

## భారత్-న్యూజిలాండ్ నిర్ణయం



**న్యూఢిల్లీ,మార్చి17:** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిష్టోఫర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ఠ సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్‌లోని ఎన్‌ఆర్‌ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

- కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి - సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం

**హైదరాబాద్,మార్చి17:** డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది.డిప్యూటీ-సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్ కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకోమని ప్రభుత్వం తనకు చెప్పిందన్నారు. డీలిమిటేషన్‌పై ఐక్యంగా పోరాడాలని ప్రాథమికంగా నిర్ణయించామని తెలిపారు. ఇది డీలిమిటేషన్ విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా చేస్తోన్న పోరాటంలో తొలి అడుగు అని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగు తాయన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ న్నేతృత్వంలో చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ డెలిగేషన్ వెళుతుందని.. ఈ బృందంలో అన్ని పార్టీల నుండి ఒక్కొకరు హాజరవుతారని తెలిపారు.

# మిరపకాయలు కాలబెట్టిన దుండగులను పట్టుకున్న పోలీసులు

## అరెస్టు చేసి రిమాండుకు పంపించిన ఏడుల్ల బయ్యారం ఎస్సై రాజకుమార్




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పినపాక మార్చి 17**
పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పొనగంటి పురుషోత్తం అనే వ్యక్తి మిరపకాయలు కళ్ళ%శీ%ల్లోకి వెళ్లి అతడు ఎండబెట్టిన సుమారు 50 క్వింటాళ్ల మిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోలు పోసి తలగబెట్టినారు.అట్టి విషయాన్ని ఏడుల్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై రాజ్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు తనంతరం మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై రాజకుమార్ కేసు దర్యాప్తును ముమ్మరం చేసి సాక్షాధారాల ఆధారంగా నిందితులుగా అదే గ్రామానికి చెందిన తాండ్ర బాలకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు, 33 సం, బెస్త, వ్యవసాయం అతనికి మామ వరుస అయినా మంచర్ల వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య, 49 సం బెస్త,, వ్యవసాయం గా గుర్తించడం జరిగింది. వెంకటేశ్వరపురం గ్రామం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుంటే ఆ ఇద్దరు వ్యక్తుల్ని వెంకటేశ్వర్లు మోటార్ సైకిల్ పై పారిపోతుంటే పట్టుకొని విచారించగా తాండ్ర బాలకృష్ణ అనే వ్యక్తి భార్య గత సంవత్సరం క్రింద చనిపోగా దానికి కారణం పురుషోత్తంమే మంత్రాలు చేయడం వల్లనే తన భార్య చనిపోయిందని అతడు మనసులో కక్ష పెంచుకొని ఈ విషయాన్ని తన మామ వెంకటేశ్వర్లుకు చెప్పగా అతడు కూడా తనను పెద్దమనిషిగా,ఎదగనీయకుండా పురుషోత్తమే అన్ని పంచాయతీలలో అడ్డుపడుతున్నాడని అతనిని ఎలాగైనా ఆర్థికంగా దెబ్బ తీయాలని ఇద్దరు ప్లాన్ ప్రకారం సరైన సమయం కోసం వేచి చూస్తూ 10వ తారీకు అర్ధరాత్రి సమయం లో మిరపకాయల కల్లాల వద్ద ఎవరు కాపలా లేరని గమనించి పురుషోత్తంనికి సంబంధించిన 50 క్వింటాళ్ల మిర్చి కుప్పగా వేసి ఉండగా బాలకృష్ణ తను తెచ్చిన ఐదు లీటర్ల పెట్రోలు ఎండు మిర్చి చుట్టూ చెల్లి నిప్పంటించినాడు.

వెంకటేశ్వర్లు రోడ్డుపై ఎవరూ రాకుండా కాపలాగా ఉన్నాడు. మిర్చి అంటుకున్న వెంటనే ఇద్దరు అక్కడి నుండి పారిపోయి ఇళ్లకు పోయి రాత్రి ఇళ్లలోనే నిద్రించినారు. ఈరోజు నిందితుల్ని ఇద్దరినీ పట్టుకొని రిమాండ్కి పంపించడం జరిగింది. కేసును త్వరగా చేదించిన ఏడుల్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రాజుకుమారును డి.ఎస్.పి రవీందర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మీనారాయణ దిలీప్ శ్రీనివాస్ రాము లక్ష్మయ్యలు పాల్గొన్నారు

# రబీ సీజన్లో ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉండాలి

**- జిల్లాలో (432) ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**- జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం - అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో**

**తొలి సమయం మహబూబాబాద్ మార్చి 17**
రబీ సీజన్లో ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉండాలనీ,జిల్లాలో (432) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో అన్నారు,సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల సన్నాహక సమావేశం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ రానున్న మాసం నుండి ప్రారంభం కానున్న రబి ధాన్యం కొనుగోళ్ల కు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీలలో ఇప్పటికే కేటాయించిన కేంద్రాల నిర్వహణకు తగిన విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, వేసవి నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు, ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలు సమయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,సివిల్ సప్లై, రెవెన్యూ, సహకార శాఖ, ఐకెపి, పోలీస్, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ, రవాణా శాఖ, లు సమన్వయంతో కలిసి పనిచేసే జిల్లా లక్ష్యం ప్రకారం చేరాలన్నారు. రైతులకు ధాన్యంకు



సంబంధించి డబ్బులు వెంటవెంటనే జమ అయ్యే విధంగా వారి వివరాలు స్వీకరించాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, డిఎస్పి తిరుపతిరావు, డి ఎం కృష్ణవేణి, డి హెచ్ ఓ, మారియన్న, డి ఎం ఓ వెంకటేశ్వర్, మెప్మా పిడి విజయ, ఎల్ డి ఎం మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, సంబంధిత మార్కెట్ కమిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం జర జాగ్రత్తగా ఉండండి

## అంగన్వాడి టీచర్ బానోతు జ్యోతి



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 17 :**
లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంగమ్మ కాలనీ అంగన్వాడి టీచర్ బానోతు జ్యోతి అంగన్వాడి కేంద్రం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఉన్న కాంతి నగర్ గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న గర్భిణీ బాలింతలకు టేక్ హోమ్ రేషన్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇప్పుడు విపరీతమైన ఎండలు ఉన్నందున పిల్లలు వయోవృద్ధులు, గర్భిణీ స్త్రీలు ప్రెగ్నెన్సీ టైంలో జాగ్రత్తలు పాటించాలని, గర్భాధారణ సమయంలో తల్లి నుంచి అందిన పోషకాలే శిశువు ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని, ఎందుకంటే ఎదిగే పిండాన్నికి తల్లి సమస్తం అందుకే ఆరోగ్యం విషయంలో గర్భణీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రెగ్నెన్సీ సమయంలో స్త్రీలకు చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తాయి ఇక ఎండాకాలంలో ఉక్కపోతా ఎండవేడి కారణంగా ఈ సమస్యలు మరింత తీవ్రమైతాయని, అందుకే ఎండాకాలంలో రాబోవు తల్లి ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని సాధారణంగానే ఎండాకాలంలో తల్లి శరీర ఉష్ణోగ్రత కొద్దిగా ఎక్కువగా ఉంటుంది ఈ సమయంలో ప్రెగ్నెన్సీ హార్మోన్ల స్థాయిలు పెరగడం జీవ క్రియలు వేగవంతం కావడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి చెమటలు ఎక్కువగా పడతాయి దీనివల్ల బాడీ సహజసిద్ధంగా చల్లబడుతుందన్నారు. వేసవికాలంలో గర్భణీలకు ఎక్కువగా దాహం వేసి డిహైడ్రేషన్ సమస్య ఎదుర్కొనే క్రమంలో యూరిన్ తగ్గిపోతుందని కాబట్టి వీలైనంతవరకు వాటర్ ఎక్కువగా తాగాలని, తాజా కూరగాయలు పండ్లు ఎక్కువగా తినాలి తినడం వల్ల తల్లి బిడ్డ ఇద్దరికీ చలువ వేస్తుందన్నారు. ఉదయం 7 గంటల లోపు అలాగే సాయంత్రం 6 గంటల తర్వాత కాసేపు వాకింగ్, యోగ ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని, ఉప్పు తక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రెగ్నెన్సీ సమయంలో చాలామందికి ఆహారం విషయంలో అనేక అనుమానాలు కలుగుతుంటాయి ఏ ఆహారం తింటే ఏమవుతుందో అని తరచూ ఆందోళన చెందుతుంటారు అయితే ఆందోళన చెందకుండా ఇంట్లో చేసిన తాజా ఆహార పదార్థాలను తినాలన్నారు. ఎండాకాలంలో గర్భణీలు వీలైనంతవరకు ఇంట్లో చల్లటి ప్రదేశంలో ఉండాలి మధ్యాహ్నం సమయంలో ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్ళకూడదు ఎండ దెబ్బ తగిలితే వాంతులు విరోచనాలు అవుతాయి కాబట్టి ఇంట్లోనే రెస్ట్ తీసుకోవాలని, అలాగే దాహంగా అనిపించినప్పుడు నీళ్లే కాకుండా పండ్ల రసాలు తాగవచ్చని ఈ జాగ్రత్తలు పాటిస్తే గర్భిణీలు ఆరోగ్యంగా ఉండవచ్చు అని తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ముంబై నటి జత్వానికి మహిళా ఐక్యవేదిక మద్దతు

## వేధింపుల కేసు త్వరగా తేల్చాని డిమాండ్

**విజయవాడ,మార్చి17:** ముంబై నటి కాదంబరి జత్వానీకి మహిళా ఐక్య వేదిక మద్దతుగా నిలిచింది. జత్వానీపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని, మహిళలపై వేధింపుల కేసులు త్వరితంగా పరిష్కరించాలని మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నటి జత్వానీ మాట్లాడుతూ... తన మీద పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మినిస్టర్ వంగలపూడి అనిత తనకు న్యాయం చేయాలన్నారు. 'నేను, నా కుటు-ంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు-న్నాం. నా కుటు-ంబం ఎన్నో వేధింపులకు గురైంది. నా మీద ఎన్నో అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారు.. వాటన్నింటినీ వెంటనే తీసివేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను' అని అన్నారు.ఇంత వరకు ఫొరెన్సిక్ రిపోర్టు రాలేదన్నారు. తన కేసును సీఐడీకి షిఫ్ట్ చేసిన తర్వాత ఇంత వరకు నిందితుల మీద ఎటు-వంటి యాక్షన్ తీసుకోలేదని తెలిపారు.

## ప్రభుత్వం రైతులకి బోనస్ ప్రకటించిన

# 500 వెంటనే అమలు చేయాలి

**ప్రభుత్వం ప్రకటించిన వరి క్వింటాకి సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు**

**బోనస్ వెంటనే రైతుల ఏకౌంట్లో జమ చేయాలి**

**సుజాతనగర్ తాహశీల్దార్ కి మెమోరాడం ఇచ్చిన సిపిఎం జిల్లా నాయకులు**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/సుజాతనగర్ మార్చి 17**
తెలంగాణ రైతు సంఘం సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు ప్రధాన రహదారి నుండి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లారు అనంతరం తాహశీల్దార్ శిరీష కి మెమోరాడం ఇచ్చారు అనంతరం జరిగిన సభలో రైతు సంఘం మండల కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిందని భారతదేశం ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన దేశం అని తెలంగాణ అత్యధిక శాతం రైతులు వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్నారని ఈ తరుణంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన పంటకు సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పి రైతులు ఓట్లతోని గద్దెనెక్కినట్టు ప్రభుత్వం ఈ రోజున రైతుల ఖాతాలో జమ చేయకుండా మీన మేషాలు లెక్కబెడుతుందని అనేక మంది రైతులు ప్రభుత్వ నమ్మి ఓట్లు వేస్తే ఈ రోజున వరి బోనస్ వేయకుండా జాప్యం చేస్తుందని నెలలు తరబడి రైతన్నలు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాల్లో వరి క్వింటాళ్ల 500రూ,, బోనస్ ఖాతాల్లో జమ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో సిఐటియ జిల్లా నాయకులు వీర్ల రమేష్, రైతు సంఘం మండల నాయకులు బాలు వెంకటేశ్వర్లు, భూక్యా శంకర్, చప్పిడి వెంకటేశ్వర్లు, బచ్చలికూర శ్రీనివాస్, కొంపెల్లి అయిలయ్య, మురిపిటి నాగరాజు, లింగయ్య, శంకర్, భద్రు, నవీన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఏజిపి వల్లభనేని అరుణకు సన్మానం



**తొలి సమయం, ఇల్లందు. మార్చి,17.**
ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా న్యాయవాది వల్లభనేని అరుణ ఏజిపిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు, అదేవిధంగా ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికలకు గాను ఎలక్షన్ ఆఫీసర్ గా సీనియర్ న్యాయవాది చెన్నకేశవరావుని, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా దంతాల ఆనంద్ ని, గౌరవ ఇల్లెందు బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అదేవిధంగా ఈరోజు ఇల్లందు బార్ అసోసియేషన్ ఎలక్షన్ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి రవి కుమార్ నాయక్, సెక్రటరీ ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ సిహెచ్ నవీన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు చెన్నకేశవరావు, దంతాల ఆనంద్, పి బాలకృష్ణ, బి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి : ప్రదీప్ కుమార్



తొలిసమయం, కొత్తగూడెం మార్చి 17 : అకారణంగా తనపై దాడి చేసి, తన బైక్ ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం 4వార్డు గంగా బిషన్ బస్తికి చెందిన పాశి ప్రదీప్ కుమార్ 1 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాంబరెడ్డి, భోగ శంకర్, పాశి రాహుల్, పాశి విజయ్ అనే వ్యక్తులు అకాణంగా తనపై దాడి చేశారని, తాను ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వచ్చేసరికి తన బైక్ ను సైతం ధ్వంసం చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం 4వార్డుకు చెందిన పాశి ప్రదీప్ కుమార్ 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



# మహిళలపై హింసను వ్యతిరేకిద్దాం

## భారత జాతీయ మహిళా సమా ఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి




**తొలి సమయం, వరంగల్ మర్చి 17:**
కేంద్ర ప్రభుత్వం మహిళల శక్తి గురించి మాట్లాడుతుంది కానీ మహిళా శక్తిని నిర్వీర్యం చేసే సనాతన ధర్మాలను పాటించాలని నిరంకుశంగా వ్యవహరిస్తుందని దీనికి వ్యతిరేకంగా మహిళా లోకం ఉద్యమించాలని నేదునూరి జ్యోతి భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో కందల యదా లక్ష్మి అధ్యక్షతన జరిగిన మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా శక్తి గురించి ఆహార నియంత్రణ గురించి మాట్లాడుతూనే వ్యవస్థీకృత హింసకు పాల్పడడం జరుగుతుంది అన్నారు విద్య వైద్యం అంగట్లో సరుకుగా మారాయి అన్నారు పేదరికం ఆకలి చావులు అరికట్టడానికి 80 కోట్ల కుటుంబాలకు ఐదు కిలోల ధాన్యాన్ని కేంద్రం ఉచితంగా ఇవ్వవలసి వస్తుంది, అంటే పేదరికం యొక్క తీవ్రత ఎంత ఉందో అర్థం అవుతుంది అన్నారు పేదరికం అనివార్యంగా మహిళలపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది అన్నారు ఎందుకంటే వారు తమ ఆరోగ్యము ఆకలి కంటే కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు అన్నారు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మహిళల వేతనాలు వ్యత్యాసలతో ఉన్నాయి అన్నారు పారిశుద్ధ కార్మికుల నుండి ఉపాధ్యాయులు ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు డాక్టర్ల వరకు కాంట్రాక్ట్ పద్ధతుల్లో నియమించడం ద్వారా వారి శ్రమ శక్తిని దోచుకుంటూ శాశ్వత ఉద్యోగాల్లో మహిళల యొక్క భాగస్వామ్యాన్ని తగ్గిస్తున్న సమాన పనికి సమాన వేతనం అందరిని ద్రాక్షగా మిగిలిపోయిందిఅన్నారు గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పనిలో కూడా సమాన వేతనం ఇవ్వడం లేదు అన్నారు ప్రపంచ ఆకలి సూచికలో 127 దేశాలలో భారత్ ఐదవ స్థానములో ఉండటం సిగ్గుచేటైన విషయం అన్నారు రాజకీయ పార్టీలలో సామాజిక కోణం నుండి మహిళల యొక్క భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది చట్ట సభలలో నామినేటెడ్ పోస్టులలో 50 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించడం ద్వారా దేశ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని సాధించడం సాధ్యమవుతుంది అన్నారు రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పడాన్ని స్వాగ తిస్తున్నామన్నారు కానీ అది రాజకీయ నిరుద్యోగాన్ని నివారించేది కాకూడదని సామాజిక ఆర్థిక సాంఘిక వెనుకబాటుతనాన్ని పోగొట్టడానికి వినియోగించాలన్నారు. అద్దె బస్సులు పెట్రోల్ బంకులు కాంట్రాక్టులు మహిళలకు ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం అది ఏ మహిళలకు ఇస్తున్నారో ఎంపిక ఏ ప్రాతిపదికను చేస్తున్నారో చెప్పాలని అన్నారు, ప్రజా పాలన పేరుతో నడుస్తున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారము మహిళా సాధికారి తకు నెలకు 2500 ఇప్పటికీ అమలు కాలేదని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు, పొదుపు సంఘాల మహిళలు అభయ హస్తం పథకం కింద లక్షల రూపాయలు కట్టారని వాటిని వెంటనే అందజే యాలనీ డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సోమన్న మాట్లాడుతూ పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి పక్క ఇండ్లు కట్టించాలని అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ సఖి, కావటి వనజ, గా. బూలి, నీలా, గా. ఈరమ్మ, మంజుల, విమల, %దీ%. విజయ,%ఖ%. కవిత, %ఎ%. సరిత, కర్నాటి లక్ష్మి, భూక్యా సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పరీక్షలు రాయండి : హైమావతి

తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం
కొత్తగూడెం 10వ తరగతి విద్యార్థులు భయం వీడి ప్రశాంతమైన మనసుతో పరీక్షలను బాగా రాయాలని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హైమావతి సూచించారు. కొత్తగూడెం మున్సిపాలిటి మేదరబస్తి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి జీవితంలో ఓ మలుపు లాంటివని, పరీక్షలను విద్యార్థులు ఆత్మస్థైర్యంతో రాయాలన్నారు. పదో తరగతి పరీక్షలు చాలా విలువైనవని, ఉన్నత చదువుల కోసం పదోతరగతి ఉత్తీర్ణత అవ్వడం మొదటి మెట్టు అని, విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా, దైర్యంగా పరీక్షలు వ్రాయాలన్నారు. విద్యార్థులకు పాడ్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేసినందుకు గాను ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్ బృందాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ గౌతమ్, ఉడే, వరుణ్, మొయిన్, శశి, పాఠశాల సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం వేతనాలు

# చెల్లించేంతవరకు సమ్మెను కొనసాగిస్తాం

## డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.మధు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే బ్రహ్మచారి హీరాలాల్




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం మార్చి 17**
భద్రాచలం జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించే వరకు నిరవధిక సమ్మెదావిధిగా కొనసాగుతుందని గిరిజన ఆశ్రమ పాఠశాల లు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కార్యదర్శి బి మధు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే బ్రహ్మచారి హీరాలాల్ స్పష్టం చేశారు. సోమవారం జీతాలు తగ్గించే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మెను వారు ప్రారంభించారు. ఐటీడీఏ కార్యాలయం ఎదుట సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం గత 25 సంవత్సరాలుగా వర్కర్ల జీతాలు పొందుతున్నారని ఇప్పుడు అర్ధాంతరంగా జీవో నెంబర్ 64 తీసుకొచ్చి రైల్వే వర్కర్ల జీతాలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం డైలీ వేజ్ వర్కర్స్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్మికుల వేతనాలు ఒక పైసా తగ్గిన సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిల్లులు ఎస్ టి ఓ కార్యాలయంలో తిరస్కరించడంతో డైలీ వర్కర్లు సమ్మెబాట పట్టారు సెక్షను ఐటిడిఎ అధికారులు జోక్యం చేసుకొని ఎస్ టి ఓ కార్యాలయంలో బిల్లులు పాస్ చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు తగ్గించడం చాలా అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కొలగాని బ్రహ్మచారి మాట్లాడుతూ జీవో 64 అమలు చేస్తే డైలీ వేజ్ వర్కర్ల జీతం 26,220 నుండి 11700 తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. .ఎక్కడైనా ప్రభుత్వాలు జీతాలు పెంచాలి గాని జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఉన్న జీతాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 64 రద్దు చేయాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించాలని చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం నుండి జిల్లా వ్యాప్తంగా అనేక ఆశ్రమం పాఠశాలలో హాస్టల్స్ లో సమ్మె ఉధృతంగా కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు డైలి వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులతో విడతలవారీగా చర్చలు జరుపుతున్నారని ఎస్ టి ఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాల బిల్లు పాస్ అయితేనే సమ్మె విరమిస్తామని స్పష్టం చేశామని తెలిపారు. సమస్యలు పరిష్కరించేంతవరకు ధర్నా కొనసాగుతూనే ఉంటుందని అవసరమైతే రాత్రిపూట సైతం ఇక్కడే నిద్రించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సమ్మెకు ఆదివాసి కొండరెడ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ వారి సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మంగమ్మ రాధ పద్మ సంతోష్ రామారావు సలీం కుమారి రాములమ్మ కాంతమ్మ కనపరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు రాయండి : హైమావతి

తొలిసమయం, కొత్తగూడెం మార్చి 17 : 10వ తరగతి విద్యార్థులు భయం వీడి ప్రశాంతమైన మనసుతో పరీక్షలను బాగా రాయాలని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హైమావతి సూచించారు. కొత్తగూడెం మున్సిపాలిటి మేదరబస్తి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి జీవితంలో ఓ మలుపు లాంటివని, పరీక్షలను విద్యార్థులు ఆత్మస్థైర్యంతో రాయాలన్నారు. పదో తరగతి పరీక్షలు చాలా విలువైనవని,



ఉన్నత చదువుల కోసం పదోతరగతి ఉత్తీర్ణత అవ్వడం మొదటి మెట్టు అని, విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా, దైర్యంగా పరీక్షలు వ్రాయాలన్నారు. విద్యార్థులకు పాడ్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేసినందుకు గాను ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్ బృందాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ గౌతమ్, ఉడే, వరుణ్, మొయిన్, శశి, పాఠశాల సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్



**తొలి సమయం దంతాలపల్లి మార్చ్ 17**
దంతాలపల్లి మండలం పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, సంపేట వెంకటేశ్వర్లు శ్రీలత దంపతుల కుమారుడు మనోహర్ మౌనిక వివాహ వేడుక కు హాజరైనారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంపెట సుధాకర్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్ల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతి



**తొర్రూరు తొలి సమయం మార్చి 17**
హైదరాబాద్, మాసాబ్ ట్యాంక్: పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు. మాసాబ్ ట్యాంక్‌లోని తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (%ఖఖీ×ణజ%) చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి ని..మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తొర్రూరు మున్సిపాలిటీలో మౌలిక వసతుల మెరుగుదలకు తక్షణ నిధుల అవసరముందని తెలిపారు. రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, స్మార్ట్ లైటింగ్ వంటి అంశాల్లో మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరముందని వారు వివరించారు. ప్రజలకు మరింత మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను సేకరించి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.. ఎమ్మెల్యే అభ్యర్థనను %ఖఖీ×ణజ% చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి గారు సానుకూలంగా స్పందిస్తూ, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే వీటిపై కార్యాచరణ రూపొందించి, అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభించేందుకు సహకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, "ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నాం. మున్సిపాలిటీలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరాం. చైర్మన్ గారి స్పందన ఆనందదాయకం. త్వరలోనే అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభమవుతాయని విశ్వసిస్తున్నాం." అని పేర్కొన్నారు.

## రాణి రుద్రమదేవి,సేనాధిపతిలుగా నటనకు ప్రోత్సాహక బహుమతి



**తొలి సమయం తొర్రూరు మార్చి 17**
పెద్ద వంగర మండలం లైన్స్ క్లబ్ పోటీల ప్రత్యేక బహుమతులు తీసుకున్న పెద్దవంగర మండలం మార్చ్ 16%ష్త్ర%, మడికొండలో రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ 9వ డిస్టిక్ అన్యువల్ కన్వెన్షన్ – 2025 జరిగిన బ్యానర్ ప్రజెంటేషన్ ప్రతిభ పోటీలలో లయన్స్ క్లబ్ పోటీలలో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతి మరియు లయన్స్ పెద్దల ప్రశంసలు అందుకున్న పెద్దవంగర లయన్స్ క్లబ్ రాణి రుద్రమదేవిగా లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఎదునూరి రేణుక , సైన్యాధ్యక్షునిగా గట్ల లక్ష్మీనారాయణ ,రాపోలు శ్రీనివాస్ పూర్వ కార్యదర్శి ఎర్ర వెంకన్న మరియు అధ్యక్షులు ఎదునూరు శ్రీనివాస్ లు ఖిలా వరంగల్ పరిసర ప్రాంతాలలో రుద్రమదేవి యొక్క విన్యాసాలు చరిత్ర చిత్రీకరించి వీడియో డాక్యుమెంటేషన్ను ప్రజెంటేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ సేవలతో పాటు ప్రాచీన కళలను వెలికి తీయడానికి సందేశాత్మక మెసేజ్ ఇవ్వడానికి కలల నైపుణ్యతను ప్రదర్శించడం గొప్పతనం అని పెద్ద వంగర లైన్స్ క్లబ్ సేవతోపాటు అనేక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటు న్నందుకు అభినందనలు వెల్లువిరిచినాయి ఈ కార్యక్రమాల నిర్వహణలో చాకచక్యంగా నటించిన వారందరికీ అభినందనలు లైన్స్ ఇంటర్నేషనల్ వారు తెలిపారు , ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల జీవితంలో సేవతో పాటు మరపురాని ఘట్టాలుగా నిలుస్తాయని కొనియాడారు.

## ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చాటి చెప్పిన కరెంట్ సురేష్

**రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**





**తొలిసమయం కొత్తగూడ మార్చి 17** ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని విద్యుత్ శాఖలో ప్రైవేటు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నా ఆవుల సురేష్ చాటి చెప్పారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో భాగంగా సోమవారం కొత్తగూడలోని మజీద్ ఏ అర్ఫాత్ లో మండ ల కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆవుల సురేష్ ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేసి తాను పాల్గొని ఖర్జూరపండ్లు తినిపించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ పండుగా పవిత్రకు చిహ్నం అని రంజాన్ మాసంలో కఠోరమైన ఉపవాసదీక్ష లు వయస్సుతో తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరు నిష్టగా పాల్గొంటారన్నారు. పవిత్ర ఖురాన్ గ్రంథం ఆవిర్భవించిన మాసంలోనే రంజాన్ పండు గను నిర్వహించుకుంటారని ప్రతిఒక్కరు పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం సురేష్ ను ప్రతీ ఒక్కరు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మత గురువు ముద్దసిర్, మత పెద్దలు మాజీ వార్డ్ మెంబర్ యాకుబ్ పాషా, వేంపల్లి యాకుబ్ పాషా, యాకుబ్ పాషా, సద్దాం, ఇమ్రాన్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ కోర్సుల వన్‌టైమ్ ఛాన్స్ పరీక్షలు ఖరారు

**హైదరాబాద్, మార్చి17:** ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని పీజీ కోర్సుల వన్ టైం ఛాన్స్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ వన్ -టైం ఛాన్స్ బ్యాక్ లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు- ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆగస్టులో జరిగిన ఐదేళ్ల ఇంటిగ్రే-టె-డ్ ఎంబీఏ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాక్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు- చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**మృతదేహాలను గుర్తించే పనిలో కేరళ డాగ్స్**

**నాగర్‌కర్నూలు, మార్చి17:**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోని డీ1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్లో చిక్కుకున్న మిగిలిన ఏడుగురిని గుర్తించడానికి రెస్క్యూ ఆపరేషన్ 24వ రోజుకు చేరుకున్నది. డీ1 ప్రదేశంలో నీటి ఊట భారీగా రావడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. ఏడుగురి మృతదేహాలను గుర్తించడానికి సోమవారం ఉదయం రెస్క్యూ బృందాలతో పాటు- కేరళకు చెందిన క్యాడర్ డాగ్స్ లోపలికి వెళ్లాయి. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపైసమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా డీ1, డీ2 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు. సహాయక చర్యల్లో అడ్డంకి గా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు- వివరించారు.

## ట్రూడౌన్ పేరుతో ఛార్జీలు సరికాదు

**మభ్యపెట్టే విధానం మానుకోవాలి: సిపిఎం**

**అమరావతి, మార్చి17:** విద్యుత్ భారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ట్రూడౌన్ పేరుతో మభ్యపరిచే ప్రచారం సరికాదని.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఎపి ట్రాన్స్‌లో 2014-19 సంవత్సరాలకు సంబంధించి రూ.1050 కోట్లు-, ఆదాయ వ్యయాల్లో మిగులు వచ్చిందని ఆ మేరకు ట్రూ డౌన్ ద్వారా వినియోగదారులకు భారం తగ్గిస్తున్నట్లు- మీడియాలో కథనాలు వచ్చాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల కాలంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా రూ15,485 కోట్లను అదనంగా సర్దుబాటు- ఛార్జీల భారాన్ని ప్రజలపై బలవంతంగా వసూలు చేస్తున్నదని తెలిపారు.

# సైలని బాబా దర్గాలో ఘనంగా ఇఫ్తార్ విందు

**సుమారు వేయి మందికి పైగా హాజరు**

**అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి**

**సైలని బాబా దర్గా పీఠాధిపతి హజ్రత్ అబ్దుల్ హమీద్**






**తొలిసమయం వరంగల్ మార్చి 17**
అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హజ్రత్ అబ్దుల్ హమీద్ అన్నారు. వరంగల్ జిల్లా ఉగ్లపూర్ గ్రామం లోని సైలానీ నగర్‌లోని దర్గా పీఠాధిపతి హజ్రత్ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో సైలని బాబా దర్గాలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సుమారు వేయి మందికి పైగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా హజ్రత్ ఉబైద్ బాబా, సజ్జాద దర్గా మషూక్ రబ్బానీ, హజ్రత్ మౌలానా సిద్ధిక్ మసూమ్ నక్షబంది, మౌల్వీ సయ్యద్ మఖ్దూమ్ సహాబ్ లు పాల్గొని ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి హజ్రత్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర, సోదరిమణులు ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందుతారని రంజాన్ నెల అంటేనే పవిత్రమైన ప్రేమకు మానవత విలువలకు గుర్తింపు పొందిన మాసంగా భావించి ప్రతి ముస్లీమ్ లు భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్ష చేసి శాంతియుతమైన సుఖజీవితం ఇవ్వమని అల్లాను వేడుకుంటారని రంజాన్ మహా మాసం వరాలను కురిపించే మాసమని, ఈ నెలలో ప్రతి ఒక్కరూ.. ఎంత వీలైతే అంత సమయం ఖురాన్ తో గడపాలని, దాన ధర్మాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మనిషి తన జీవితంలో చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం పొంది.. అల్లాహ్ చూపిన మార్గానికి దగ్గరయ్యేందుకు రంజాన్ కు మించిన మాసం మరొకటి లేదన్నారు. ఈ నెలలో ఒక సత్కార్యం చేస్తే.. ఏడు రెట్ల పుణ్యం లభిస్తుందని ఆయన చెప్పారు. అందుకే ఈ మాసాన్ని ప్రతి ఒక్కరూ సత్కార్యాలతో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మనిషి ఎప్పటికీ అల్లాహ్ పై విశ్వాసం కోల్పోవద్దని, ఆయనను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఏది అడిగితే అది పొందవచ్చని అన్నారు. ఖురాన్ పఠనం మాత్రమే పూర్తయిందని.. తరావీహ్ నమాజ్ ప్రతి ఒక్కరూ రంజాన్ నెలంతా కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ నమాజ్ లో ఖురాన్ వినడం ప్రతి ఒక్కరికీ.. విధిగా నిర్ణయించబడిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రంజాన్ ప్రాధాన్యత ను గుర్తించి మసులుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో భారీ ఎత్తున్న వివిధ రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు జిల్లా ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## "వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతి ఒక్క డివిజన్ పరిధిలో ఉన్న

**తొలి సమయం వరంగల్ మార్చ్ 17**
వరంగల్ ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లు 2024కి వ్యతిరేకంగా గొంతులను లేవనెత్తుదం అని ముస్లిం మత పెద్దలు నిర్ణయించారు, ఈ బిల్లు ముస్లిం సమాజం యొక్క మతపరమైన వ్యవహారాలు మరియు ఆస్తులపై స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ప్రమాదం ఉంది అని తెలిపారు, మతపరమైన హక్కులపై ఉల్లంఘన, ఈ బిల్లు మైనారిటీల రాజ్యాంగ హక్కులను, ముఖ్యంగా ఆర్టికల్ 14, 25, 26 మరియు 29 కింద మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తుంది. పెరిగిన ప్రభుత్వ నియంత్రణ, వక్ఫ్ ఆస్తులు మరియు వివాదాలపై జిల్లా కలెక్టర్లు సహా రాష్ట్ర అధికారులకు గణనీయమైన అధికారాలను మంజూరు చేయడం ద్వారా బిల్లు నియంత్రణను కేంద్రీకరిస్తుంది. కమ్యూనిటీ సంప్రదింపులు లేకపోవడంబి: ముస్లిం వాటాదారులతో తగినంత సంప్రదింపులు లేకపోవడం వల్ల బిల్లు విమర్శించబడింది. ఈ బిల్లును వ్యతిరేకించడానికి మరియు ముస్లిం సమాజ హక్కులను కాపాడుకోవడానికి కలిసి వద్దాం అని పెద్ద ఎత్తున ముస్లింలు నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగా ముస్లిం యూనిటీ అండ్ డెవలప్మెంట్, మక్కా మసీద్ రాయపుర




హనుమకొండలో మొహమ్మద్ జుబేర్ బ్లూ బర్డ్స్, ఖిల వరంగల్ ఈదుగా మజీద్, ఎం ఏ .జబ్బార్, హనుమకొండ మజీద్ చౌక్ మహమ్మద్ జుబేర్, మొహమ్మద్ తహెర్, అల్ హుదా మజీద్ మహమ్మద్ ఫైజ్ ఎంఐఎం, మరియు తదితరులు నిరసనలు వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

**- 74కోట్ల అవినీతిని గుర్తించి పట్టుకున్నాం - పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డులు**

**- జగన్ హయాం అవినీతిపై అసెంబ్లీలో ప్రశ్నలు - ఆడిట్ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్న పవన్**



**అమరావతి, మార్చి17:** జాతీయ ఉపాధి హామీ పథకంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని, రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం సమాధానాలు ఇచ్చారు. 'గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగింది. మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక దృష్టి పెట్టాం. ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ డైరెక్టరే అవినీతికి పాల్పడ్డాడు. అందుకే మేం అధికారంలోకి రాగానే అతడిని పక్కన పెట్టాం. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌లో కొత్త అధికారులను నియమించాం. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేసాము. దుర్వినియోగం అయిన కొంత సొమ్ము రికవరీ చేశాం. ఉపాధి హామీ పథకంపై నేను ప్రత్యేక దృష్టి పెట్టాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. 'గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగింది. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.71 లక్షలు రికవరీ చేసాము. సంబంధిత అధికారులపై చర్యలు తీస్కుంటున్నాము. జాతీయ ఉపాధి హామీలో సభ్యులు అడిగినట్టు వెజెస్ పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీస్కోవాలని పవన్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు సంబంధించి శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ రాజకీయ ఉపాధి హామీ పథకం అయ్యిందని సభ్యులు అన్నారని.. అది గత ప్రభుత్వంలో జరగిందని ఎన్డీఏ ప్రభుత్వంలో కాదని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. మొదట దృష్టి పెట్టింది ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపైనే అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు. అయినా కూడా సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగకుండా చూడాల్సిన వ్యక్తే అవినీతికి పాల్పడినట్లు గుర్తించి ఆయనను తప్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో మస్తర్ జాబితాలు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేస్తున్నామన్నారు. 31 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారన్నారు. గత అయిదేళ్లుగా ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ను వైసీపీ ఆదాయ మార్గంగా మార్చుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులు మరలా మరలా చూపించి... కూలీలుగా రాని వారిని కూలీలుగా చూపించి డబ్బులు తీనేశారని ఆరోపించారు. ఆదోనిలో ఓ విలేఖరి బంధువులను మస్తర్‌లో రాసి వారికి పనికి రాకుండా బిల్లు చెల్లించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఇతర పార్టీల వారికి మస్తర్ ఇవ్వమని చెప్పారన్నారు. రాజకీయ ఉపాధి హమీ పథకమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పథకం కాదు అనేలా మార్చేశారన్నారు. 70 రోజులు అయినా కూలీలకు ఎందుకు డబ్బులు పడడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 77 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌ల అవినీతి వివరాలు తమ కార్యాలయానికి పంపాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనిసరావు అన్నారు. వీరిపై చర్యలకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101